యాగశాల ప్రారంభోత్సవానికి రండి



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గౌతంనగర్‌: గోపాల్‌నగర్‌లో గల వరసిద్ధి వినాయక ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన యాగశాల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పవర్‌ బోర్‌ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

గౌతంనగర్‌: భవానీనగర్‌లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ నిధులతో చేపట్టిన పవర్‌ బోర్‌ పనులను బీజేపీ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాస్‌, డివిజన్‌ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌, భవానీనగర్‌కాలనీ అధ్యక్షుడు హేమంత్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి శశికాంత్‌, సాయిబాబా, బలరాం, వెంకట్‌, కిశోర్‌, రవి, స్వర్ణలత, సచిన్‌, పెంటయ్య, పుష్ప, బాలసుబ్రమణ్యం, దేవదాస్‌, సాగర్‌, వెంకట్‌యాదవ్‌, మహేశ్‌ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



మల్కాజిగిరి: జూలై 9న తలపెట్టిన సమ్మెలో పాల్గొనున్నట్లు మల్కాజిగిరి సర్కిల్‌ డీసీకి శుక్రవారం సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌, మల్కాజిగిరి సర్కిల్‌ కార్యదర్శి నాగరాజు, నాయకులు ఐలయ్య, కృష్ణ, కనకయ్య, అనురాధా, పద్మ, వెంకన్న పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో చదును



అల్వాల్‌: మచ్చబొల్లారంలోని తోళ్ల కార్ఖానలోని వివాదాస్పద స్థలాన్ని కొందరు జేసీబీతో చదును చేయిస్తుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. కార్ఖానలో గల 4 ఎకరాలకు పైగా స్థలం వివాదాస్పదంగా మారడంతో రెవెన్యూ అధికారులు ఆ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు న్యాయస్థానంలో కేసు వేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం కొందరు జేసీబీతో చదును చేస్తున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేయించారు.

బోర్‌వెల్‌ పనులు షురూ



ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ రాజ్‌జితేంద్రనాథ్‌

అల్వాల్‌: మచ్చబొల్లారం డివిజన్‌ పరిధిలోని మధురాకృష్ణ కాలనీలో పంపుసెట్‌, బోర్‌వెల్‌ పనులను కార్పొరేటర్‌ రాజ్‌జితేంద్రనాథ్‌ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, భూపతిరెడ్డి, సంతోష్‌, నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, వెంకటేశ్‌, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌, కొండయ్య, నవీన్‌, దేవా, దిలీప్‌రెడ్డి, వెంకట్‌గౌడ్‌, సందీప్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ



అల్వాల్‌: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నేరేడ్‌మెట్‌ పోలీసుల ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్‌ ధీనదయాళ్‌నగర్‌లోని సెయింట్‌ మార్క్స్‌ హైస్కూల్‌ విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నినాదాలు చేశారు. నేరేడ్‌మెట్‌ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నయా అల్వాల్‌ ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌!

నేటి నుంచి అందుబాటులోకి
- మల్కాజిగిరి స్టేషన్‌ నుంచి ఏర్పాటు
- అద్దె భవనంలోనే కొనసాగింపు
- ఉన్న సిబ్బందితోనే విధులు



విష్ణుపురికాలనీలో అద్దె భవనంలోని ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌ శనివారం నుంచి రెండుగా విడిపోనున్నది. ఇప్పటివరకు మల్కాజిగిరి, అల్వాల్‌ మండలాల పరిధి కలిసి ఒకే పోలీస్‌స్టేషన్‌గా ఉండేది. మొత్తం 19 మద్యం దుకాణాలు, 28 బార్‌ అండ్‌ రెస్టారెంట్స్‌ మల్కాజిగిరి ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోకి వస్తాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో అల్వాల్‌ మండల పరిధిని అల్వాల్‌ ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌గా విభజించారు. నూతన పోలీస్‌స్టేషన్‌ పరిధిలోకి 10 మద్యం దుకాణాలు, 7 బార్లు రానున్నాయి.



పోలీస్‌స్టేషన్ల పరిధి తెలిపే మ్యాప్‌

అద్దెభవనం..అరకొర సిబ్బంది

మల్కాజిగిరి ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌ దశాబ్దాలుగా అద్దె భవనంలోనే కొనసాగుతోంది. ప్రభుత్వం స్థలం కేటాయించినా సరిపడా నిధులు లేకపోవడంతో శాశ్వత భవనం ఏర్పాటుకు నోచుకోలేకపోయింది. ప్రస్తుతం సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు, ఒక హెచ్‌సీ, ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్‌, ఏడుగురు కానిస్టేబుల్స్‌ ఉన్నారు. మరికొంత మంది అవుట్‌ సోర్సింగ్‌ ఉద్యోగులు పనిచేస్తున్నారు. అల్వాల్‌ ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌ ఏర్పాటైనా ప్రస్తుతం మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌ భవనంలోనే కొనసాగించనున్నారు. అదనపు అధికారులు, సిబ్బందిని కేటాయించకపోవడంతో ప్రస్తుతం ఉన్నవారే 2 పోలీస్‌ స్టేషన్ల బాధ్యతలు నిర్వహించనున్నారు.

బెల్ట్‌ షాపులకు అడ్డుకట్ట పడేనా..?

పేరుకు మాత్రం 2 ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్లు అయినప్పటికీ బెల్ట్‌ షాపులకు అడ్డుకట్ట, నిబంధనలు అమలు సాధ్యమయ్యేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికీ పలు చోట్ల బెల్ట్‌ దుకాణాలు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని అందరికీ తెలిసిన విషయమే.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా..



నూతన పోలీస్‌స్టేషన్‌ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు అల్వాల్‌ ప్రాంత కార్పొరేటర్లను ఆహ్వానించాం. సిబ్బంది కొరత, శాశ్వత భవన ఏర్పాటుతో పాటు ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నిబంధనల అతిక్రమించిన మద్యం దుకాణాలు, బెల్ట్‌ దుకాణాల నిర్వహణ మా దృష్టికి రాలేదు. వస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

–చంద్రశేఖర్‌, సీఐ మల్కాజిగిరి ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌

సీజనల్‌ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

కుషాయిగూడ: వర్షాకాలంలో ప్రబలే సీజనల్‌ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కాప్రా సర్కిల్‌ డీసీ జగన్‌నాయక్‌ అన్నారు. పర్యావరణ పరిరక్షణ, సీజనల్‌ వ్యాధులపై జీహెచ్‌ఎంసీ శానిటేషన్‌ విభాగం అధికారులు కుషాయిగూడలోని సరస్వతీ శిశుమందిర్‌ పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం, ఎగ్జిబిషన్‌ను నిర్వహించగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ చర్యలు చేపడితేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఆ దిశగా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం ఎంటమాలజీ సిబ్బంది వర్షం నీరు నిల్వ ఉన్న చోట్ల దోమలు వ్యాప్తి చెందడంపై ప్రదర్శన రూపంలో వివరించారు. పరిసరాల్లో ఉండే పూల కుండీలు, ప్లాస్టిక్‌ బాటిళ్లు, టైర్లు, కొబ్బరిబొండాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ మధుసూదన్‌రావు, ఎంటమాలజీ ఏఈ రమేశ్‌, శానిటేషన్‌ సూపర్‌వైజర్‌ సుదర్శన్‌, సరస్వతీ విద్యాపీఠం మేడ్చల్‌ జిల్లా ఉపాధ్యక్షుడు కాశీ విశ్వనాథ్‌, ప్రధానాచార్యులు రాధిక, జీహెచ్‌ఎంసీ సిబ్బంది నరేందర్‌రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అల్వాల్‌: సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నేరేడ్‌మెట్‌ పోలీసులు సూచించారు. పోలీస్‌స్టేషన్‌ పరిధిలో సైబర్‌ క్రైం కేసుల్లో డబ్బులు పోగొట్టుకున్న 22 మంది బాధితులకు కోర్టు ద్వారా ప్రాసెస్‌ చేసి రూ.2,49,377 లను బాధితులకు రీఫండ్‌ చేశారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు ఆర్డర్‌ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో హెడ్‌ కానిస్టేబుల్‌ కాంతయ్య, నాగలత, రఘు, స్వప్న, బాధితులు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్డర్‌ కాపీలు ఇస్తున్న పోలీసులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న వజ్రేశ్‌యాదవ్‌

మేడ్చల్‌: డబీల్‌పూర్‌కు చెందిన పలువురికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. దీంతో నియోజకవర్గ కాంగ్రెస్‌ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ తన నివాసంలో నాయకులతో కలిసి మణికంఠకు రూ.57 వేలు, వెంకటేశ్‌కు రూ. 39,500 వేల విలువైన చెక్కులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు సల్ల వెంకటేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర మహా హారతి



కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్‌: టెంపుల్‌ అల్వాల్‌లోని జగదీష్‌ మందిర్‌లో పూరీ జగన్నాథ రథయాత్ర మహా హారతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై రథయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో సూరజ్‌సింగ్‌, గోపాల్‌ సింగ్‌, కిశోర్‌ సింగ్‌, మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌, నాయకులు అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్‌ కిశోర్‌గౌడ్‌, మేకల రాముయాదవ్‌, మురుగేష్‌, హన్మంతరావు, నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పరమేశ్‌, హేమంత్‌ పటేల్‌, వంశీ, రాజశేఖర్‌రెడ్డి, శివగౌడ్‌, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

ఉప్పల్‌: పట్టపగలే ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఉప్పల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కావేరినగర్‌లో నివాసముండే అర్జున్‌ గౌడ్‌ టీ కొట్టు నడుపుతుంటాడు. సోదరి కుమారుడి ఫొటో షూట్‌ కోసం ఉదయం ఇంటికి తాళం వేసి వెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా బీరువాలోని 4 తులాల బంగారం, రూ. 8 లక్షలు కనిపించకపోవడంతో బాధితుడు ఉప్పల్‌ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునిక్లూస్‌ టీంను పిలిపించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోనాలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ శ్రవణ్‌

మల్కాజిగిరి: బోనాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని మల్కాజిగిరి డివిజన్‌ కార్పొరేటర్‌ శ్రవణ్‌ సూచించారు. నేరెడ్‌మెట్‌లోని అమ్మవారి ఆలయాల వద్ద అధికారులతో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. వచ్చే నెల 20న జరిగే బోనాల పండుగ నేపథ్యంలో రోడ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, మ్యాన్‌హోల్స్‌ పూడిక తొలగించడం, తాగునీటి సరఫరా, విద్యుత్‌ దీపాలు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ డాక్టర్‌ మంజుల, ఏఈలు నవీన్‌, వనజ, మూడు గుళ్ల దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోదీ విధానాలు దేశానికి ప్రమాదకరం

బోడుప్పల్‌: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానాలు దేశానికి ప్రమాకరమని మేడ్చల్‌ జిల్లా ఏఐవైఎఫ్‌ కార్యదర్శి సత్యప్రసాద్‌ అన్నారు. బోడుప్పల్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 2న చలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడిని చేయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్‌ మేడిపల్లి మండలాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి మణిదీప్‌, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్‌, సమితి నాయకులు కౌశిక్‌, మొన్న, సాత్విక్‌ తదితరులు పాల్గొన్నారు.

ర్యాంపుతో ఎంఎస్‌ఎంఈలకు ఊతం

తెలంగాణ ఇండస్ట్రీస్‌ అదనపు డైరెక్టర్‌ రాజ్‌కుమార్‌ ఓహత్కర్‌



మాట్లాడుతున్న తెలంగాణ ఇండస్ట్రీస్‌ అదనపు డైరెక్టర్‌ రాజ్‌కుమార్‌ ఓహత్కర్‌

కుషాయిగూడ: చిన్నతరహా పరిశ్రమలకు తోడ్పాటు నందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ర్యాంపు పథకం ఎంఎస్‌ఎంఈలకు ఊతమిస్తుందని తెలంగాణ ఇండస్ట్రీస్‌ అదనపు డైరెక్టర్‌ రాజ్‌కుమార్‌ ఓహత్కర్‌ అన్నారు. ప్లాస్టిక్‌, పాలిమర్‌ రంగాల్లో అంతరాలను అంచనా వేసేందుకు బెంచ్‌ మార్క్‌ స్టడీస్‌పై తెలంగాణ పరిశ్రమల శాఖ, ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ పెట్రోకెమికల్‌ ఇంజినీరింగ్‌ అండ్‌ టెక్నాలజీ (సీపెట్‌)లో శుక్రవారం వర్క్‌షాప్‌ నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్‌, పాలిమర్‌ రంగాల ఎంఎస్‌ఎంఈల స్థితిగతులు, వాటి అవసరాలు, ఉత్పత్తులను అంచనా వేసి కావాల్సిన తోడ్పాటు నందించడమే ర్యాంపు ఉద్దేశమన్నారు. సాంకేతిక వినియోగాన్ని బెంచ్‌ మార్కింగ్‌ చేసే పద్ధతులు, యంత్రాల్లో అంతరాలు, ఆటోమేషన్‌, నాణ్యతాప్రమాణాల పరిశీలనతో పాటుగా ప్రభుత్వ ప్రోత్సకాహాలపై అవగాహన కల్పించి ఎంఎస్‌ఈలను ఆధునీకరించాలన్నది ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆ దిశగా ఎంఎస్‌ఎంఈ, తెలంగాణ పరిశ్రమల శాఖ చేస్తున్న కార్యాచరణను వివరించారు. పరిశ్రమల జాయింట్‌ డైరెక్టర్‌ మధుకర్‌బాబు తెలంగాణ ప్రభుత్వ కొత్త పారిశ్రామిక విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రాంట్‌ థోర్నన్‌ భాతర్‌ ఎల్‌ఎల్‌పీ అసోసియేట్‌ డైరెక్టర్‌ మహమ్మద్‌ యాహ్యా జైదీ ర్యాంపు ప్రాజెక్టు పనితీరును వివరించారు. వర్క్‌షాప్‌లో తెలంగాణ, ఆంధ్ర ప్లాస్టిక్‌ తయారీదారుల సంఘం అధ్యక్షుడు నరేంద్ర బల్వా, సీపెట్‌ ప్రిన్సిపాల్‌ అండ్‌ డైరెక్టర్‌ బి. రవి, కిరణ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌ కార్డులు ఇవ్వాలి



ఉప్పల్‌ సివిల్‌ సప్లై అధికారికి వినతి పత్రం ఇస్తున్న నేతలు

ఉప్పల్‌: అర్హులందరికీ రేషన్‌ కార్డులు ఇవ్వాలని, అలాగే దళారుల ఆగడాలు అరికట్టాలని డిమాండ్‌ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఉప్పల్‌ సివిల్‌ సప్లై కార్యాలయం ఎదుట నేతలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సివిల్‌ సప్లై అధికారి సంధ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జె. వెంకన్న, ఉర్మిళ, భీష్మాచారి, ఉపేందర్‌, వెంకటేశ్వర్లు, మురళీమోహన్‌ తదిరులు పాల్గొన్నారు.

సీజనల్‌ వ్యాధులపై అవగాహన



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మేడిపల్లి ఎస్‌ఐ కృష్ణయ్య

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌లోని విజయరత్న పాఠశాలలో శుక్రవారం «స్వచ్ఛ్‌ పీర్జాదిగూడ»లో భాగంగా సీజనల్‌ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వర్‌ రావు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే మేడిపల్లి పోలీసులు హాజరై సీజనల్‌ వ్యాధులు, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కోసం డ్రాయింగ్‌, క్విజ్‌, వ్యాస రచన, స్వచ్ఛతపై చిత్రాలు గీయడం, వంటి పలు పోటీలు నిర్వహించి విజేతలుగా బహుమతులు ప్రదానం చేశారు. కాంగ్రెస్‌ నాయకుడు పప్పుల అంజిరెడ్డి, ఎస్‌ఐ కృష్ణయ్య, అసిస్టెంట్‌ మున్సిపల్‌ కమిషనర్‌ శోభాశంకర్‌, డిప్యూటీ ఇంజినీర్‌ సాయినాథ్‌ గౌడ్‌, మేనేజర్లు క్రాంతికుమార్‌, కిశోర్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ ప్రవీణ్‌కుమార్‌, జి.బాలమురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌ డివిజన్‌లో ఎస్‌ఈ పర్యటన



చిలుకానగర్‌ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎస్‌ఈ అశోక్‌ రెడ్డి, కార్పొరేటర్‌

ఉప్పల్‌: చిలుకానగర్‌ డివిజన్‌ జీహెచ్‌ఎంసీ ఎస్‌ఈ అశోక్‌ రెడ్డి, స్థానిక కార్పొరేటర్‌ బన్నాల గీతా ప్రవీణ్‌ , అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. బ్యాంక్‌ కాలనీలో స్ట్రాం వాటర్‌ డ్రైన్‌ పనులు నిలిచిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా బండ రాళ్లు లేక జాప్యమవుతుందని చెప్పడంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. మల్లికార్జుననగర్‌ కాలనీ, హైకోర్టు కాలనీల్లోని ఇళ్లకు నాచారం పెద్ద చెరువు నుంచి వచ్చే నీరు మురుగు చేరుతుందని అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్‌ కోరారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎస్‌ఈ సూచించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్‌, డీఈ వినిల్‌ గౌడ్‌, బీఆర్‌ఎస్‌ నేత బన్నాల ప్రవీణ్‌, స్థానికులు జగన్‌, శ్రీనివాస యాదవ్‌, రామాంజనేయులు, ఫారూఖ్‌, అశోక్‌ చారి తదిరులు పాల్గొన్నారు.

నియామకం

మల్లాపూర్‌: జై గణేశ్‌ భక్తి సమితి మల్లాపూర్‌ అధ్యక్షుడిగా సూర్యనగర్‌కాలనీకి చెందిన కొకుంట్ల వెంకట చారి నియమితులయ్యారు. ఈ మేరకు సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు జైన్‌ కుమార్‌చారి శుక్రవారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటచారి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలన్నారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్‌: బాలాజీ హిల్స్‌ ఫీడర్‌ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్‌ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నార్త్‌ బాలాజీహిల్స్‌, రాజశేఖర్‌కాలనీ, బాలాజీహిల్స్‌, సూర్యహిల్స్‌, నవోదయకాలనీ, ఈదయ్యనగర్‌ కాలనీలు. అలాగే బొల్లిగూడెం ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బొల్లిగూడెం, రాజలింగం కాలనీ ఫేస్‌ 1,2,3, 4,సూరజ్‌నగర్‌, బాలాజీనగర్‌, లక్ష్మారెడ్డి కాలనీ, అయోధ్యనగర్‌ కాలనీ, టెలిఫోన్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ వేణుగోపాల్‌ పేర్కొన్నారు.

బెల్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో..

మల్లాపూర్‌: 33/11 కేవీ మల్లాపూర్‌ బెల్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని 11 కేవీ మల్లాపూర్‌ విలేజ్‌ భవానీనగర్‌ ఫీడర్‌ పరిధిలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు మల్లాపూర్‌ ఏఈ నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్వీనగర్‌, గ్రీన్‌ హిల్స్‌ కాలనీ, న్యూభవానీనగర్‌, బ్రహ్మపురి కాలనీ వెంకరమణ కాలనీ, నాగలక్ష్మీనగర్‌, పఠాన్‌ బస్తీ, జేఎస్‌ఎస్‌యూఆర్‌ఎం, భవానీనగర్‌, కేఎల్‌రెడ్డినగర్‌, హెచ్‌సీఎల్‌ కాలనీ, మల్లాపూర్‌ విలేజ్‌, మై ఫ్లవర్‌ పార్క్‌ మల్లాపూర్‌ మజీద్‌, తదితర ఏరియాల్లో విద్యుత్‌ అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్‌–2 పరిధిలో..

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్‌–2 పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ టి. బాలరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయినగర్‌ ఫీడర్‌ పరిధిలోని నాగర్జుననగర్‌ కాలనీ రోడ్డు నంబర్లు 4,5,6, శ్రీరాం బేకరి, చక్రిపురం మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్‌ ఉండదని పేర్కొన్నారు.

భవానీనగర్‌ ఫీడర్‌ పరిధిలో..

మల్కాజిగిరి: వసంతపురి సబ్‌స్టేషన్‌ 11 కేవీ భవానీనగర్‌ ఫీడర్‌ పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భవానీనగర్‌, సాయినగర్‌, సంతోష్‌నగర్‌, గీతానగర్‌ సంజయ్‌నగర్‌, మధుసూదన్‌నగర్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ గోపాల్‌ తెలిపారు.

11 కేవీ ప్రగతినగర్‌ ఫీడర్‌ పరిధిలో..

మేడిపల్లి: 11 కేవీ ప్రగతినగర్‌ ఫీడర్‌ పరిధిలో మరమ్మతుల కారణంగా 33/11పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్‌ పరిధిలో శనివారం విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ హరినాథ్‌ సగ్గు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పీఅండ్‌టీకాలనీ, కమళానగర్‌, సమ రెసిడెన్సీ, గురు ఎన్‌క్లేవ్‌,అయోధ్య కాలనీ,వరంగల్‌ హైవేరోడ్డులో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాథ్‌ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్‌ పరిధిలో..

11కేవీ మల్లికార్జుననగర్‌ ఫీడర్‌ 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్‌ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పీఅండ్‌టీకాలనీ, బుద్ధానగర్‌, మల్లికార్జుననగర్‌, బోడుప్పల్‌ మెయిన్‌ రోడ్డు.

చెంగిచెర్ల సబ్‌స్టేషన్‌ పరిధిలో..

11 కేవీ చెంగిచెర్ల ఫీడర్‌ 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్‌ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు క్రాంతికాలనీ, ద్వారకానగర్‌, రాధికానగర్‌, శివదుర్గా నగర్‌ ఏరియాలు.

వెంకటసాయినగర్‌ ఫీడర్‌ పరిధిలో..

11 కేవీ వెంకటసాయినగర్‌ ఫీడర్‌ 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్‌ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు శివగణేశ్‌నగర్‌, ఎంఎల్‌ఆర్‌ కాలనీ, వెంకటసాయినగర్‌, సాయి రెసిడెన్సీ, ఫ్రీవిలేజ్‌ల్లో విద్యుత్‌ సరపరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఫ్లైఓవర్లు నిర్మించాలని ఎంపీకి వినతి



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు

కాప్రా: ఈసీఐఎల్‌ ప్రాంతంలో ఫ్లైఓవర్ల నిర్మాణానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ హామీ ఇచ్చినట్లు రెడ్డి జేఏసీ ప్రతినిధులు తెలిపారు. రాధిక చౌరస్తాతో పాటు పలు చోట్ల ట్రాఫిక్‌ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీటితో పాటు మల్లాపూర్‌, ఆర్కేపురం రైల్వే బ్రిడ్జిలను విస్తరించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన ఎంపీ ట్రాఫిక్‌ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లైఓవర్లు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రెడ్డీ జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ కోచైర్మన్‌ పైళ్ల హరినాథ్‌రెడ్డి, ఉప్పల్‌ అధ్యక్షుడు తుమ్మల మధుకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు మర్రి మోహన్‌రెడ్డి, జున్నూతుల రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, కంచర్ల రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ మేడిపల్లి వీరాంజనేయ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆలయ ప్రాగణంలో ఎండోమెంట్‌ శాఖ అధికారుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా కవడపు రాంరెడ్డి, ధర్మకర్తలుగా ఎస్‌ఎన్‌కే దుర్గా, సిగం లక్ష్మణ్‌, బండిరాల భాస్కర్‌, తవిటి ప్రశాంత్‌, వంగూరి పరమేశ్‌, శ్రీను నాయక్‌ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా టీపీసీసీ మేడ్చల్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌ యాదవ్‌, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌ రెడ్డి హాజరై నూతన పాలక వర్గ సభ్యులను అభినందించి, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీచైర్మన్‌ మలిపెద్ది శరత్‌ చంద్రారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ దర్గ దయాకర్‌ రెడ్డి, మేముల మహేశ్‌గౌడ్‌, నిర్మలా రెడ్డి, రాజునోల్ల లక్ష్మి, ఎండోమెంట్‌ ఆఫీసర్‌ ప్రణీత్‌, ఆలయ ఈఓ రవీంద్రారెడ్డి, అర్చకులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, భక్తులు తదతరులు పాల్గొన్నారు.